నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
శనివారం
30 । ఆగస్టు । 2025

## హాకీ బ్యాట్‌తో భాష్యం విన్నింగ్ హ్యాట్

**ఆదోని,ఆగస్టు29(నవభూమి ప్రతినిధి):** హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం భాష్యం విద్యా సంస్థలలో ప్రిన్సిపాల్ సురేంద్రబాబు అధ్యక్షతన జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన జ్ఞాపకార్థం హాకీ మ్యాచ్‌తో పాటు ఆటలపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాభివృద్ధిలో భాగంగా భాష్యం విద్యార్థులను వివిధ క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్లుగా ప్రతి ఏడాది ఆగస్టు 29న జాతీయ క్రీడాదినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, కారణం హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ అని తెలిపారు. ఒలింపిక్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పతకాలను అందించిన గొప్ప క్రీడాకారుడని తెలిపారు. క్రికెట్‌కు అంతగా వైభవం లేని రోజుల్లోనే హాకీ క్రీడా ద్వారా ఇండియా పేరు ప్రతిష్టలను అంతర్జాతీయంగా చాటి చెప్పారని, మన దేశంలోహాకీ క్రీడకు ఆధ్యుడుగా ధ్యాన్‌చంద్‌ను అభివర్ణిస్తుంటారని, మెరుపు వేగంతో గోల్స్ చేయడం ధ్యాన్‌చంద్ ప్రత్యేకత అని ప్రిన్సిపాల్ సురేంద్రబాబుతెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఆర్మీ సోల్జర్ రవికుమార్ మాట్లాడుతూ హాకీ బ్యాట్‌తోనే అన్నింటిలోనూ భాష్యం విద్యార్థుల విన్నింగ్ హ్యాట్ దాగి ఉందని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య కితాబును ఇచ్చారు. భాష్యంలో ఉన్న స్పోర్ట్స్ యాక్టివిటీస్ చాలాహర్షించదగ్గ విధంగా ఉన్నాయన్నారు. ఒలంపాస్ పేరిట భాష్యం నిర్వహిస్తున్న క్రీడలలో విద్యార్థులు పాల్గని తమ ప్రతిభను చూపడంతో పాటు శారీరకంగా,మానసికంగా ఎదగాలని రవికుమార్ కోరారు. పాఠశాల పీఈటీలు శంకర్,పవిత్రలను ఈసందర్భంగా సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ భార్గవ్‌పవన్, హెచ్.ఎం. శిరీష పాల్గన్నారు.



## బాలసదనంలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు




**దెందులూరు ఆగస్టు 29 నవభూమి :** నియోజవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు లో ఉన్న ప్రభుత్వ బాలసదనంలో జాతీయ క్రీడా దినోత్సవం బాలసదనం సూపరింటెండెంట్ ఎస్ బేబీ సరోజినీ ఆధ్వర్యంలో నిర్వహించారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 29 నుండి 31 వరకు జరుగుతున్న కార్యక్రమలలో భాగంగా ఈ రోజు ప్రతిజ్ఞ పలు క్రీడాలపై అవగాహన కలిగించడం జరిగిందని దేవి సరోజినీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసదనం సూపరింటెండెంట ఎస్.బేబీ సరోజిని , బాలసదనం పిల్లల సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీగా నిట్టా గంగరాజు నియామకం



**దెందులూరు ఆగస్టు 29 నవభూమి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నేత జోగన్నపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిట్టా గాంధీ కుమారుడు , ప్రస్తుత దెందులూరు జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం భర్త నిట్టా గంగరాజును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీగా నియమిస్తూ వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఈ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన వైసీపీ యువనేత నిట్టా గంగరాజు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని దెందులూరు నియోజకవర్గం లో బలోపేతం చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తానని పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకుని వెళ్తూ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేసి ప్రజల పక్షాన నిలుస్తానని గంగరాజు అన్నారు. ఈ సందర్భంగా దెందులూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి నాని , పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ (నాని), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కాటి సుధాకర్, రామారావుగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, దెందులూరు గ్రామానికి చెందిన వైసీపీ యువనేత బళ్ల పండు, కొమరేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ నాయకులు గంటా పండు, వైసీపీ నాయకులు చటమాల బాలకృష్ణ పలువురు గంగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## వేల్పుచర్ల గ్రామపంచాయతీలో పారిశుద్ధ పరిరక్షణ పనులు

### గ్రామ అభివృద్ధికి అందరు సహకారం అందించండి

### వేల్పుచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ చౌదరి



**దెందులూరు ఆగస్టు 29 నవభూమి :** వేల్పుచర్ల గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ వేల్పుచర్ల గ్రామ పంచాయతీకి చెల్లించవలసిన ఇంటి పన్నులతో పాటు అన్ని పనులను సక్రమంగా చెల్లించి సహకారం అందించాలని వేల్పుచర్ల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ చౌదరి అన్నారు. శుక్రవారం వేల్పుచర్ల పంచాయతీ కార్యాలయంలో 2025 26 నూతన ఇంటి పన్ను కలెక్షనకు సంబంధించి స్వర్ణ పంచాయతీ ఆన్లైన్ పోర్టల్ లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చౌదరి తెలిపారు. వర్షాలు పడుతున్న క్రమంలో వేల్పుచర్ల గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలందరూ తప్పనిసరిగా ఇంటి చుట్టూ మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని వృద్ధులు చిన్నారులు ఇబ్బందులు పడకుండా తల్లిదండ్రులు పెద్దలు జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారి ఆదేశాలతో తుపాను కారణంగా దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ , దోమల మందు పిచికారి చేయించే కార్యక్రమాన్ని నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ చౌదరి తెలిపారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**మేదరమెట్ల, ఆగస్టు 29 (నవభూమి):** మేదరమెట్లలో రాధాస్ గీతం హైస్కూల్‌లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో తెలుగు ఉపాధ్యాయులు హనుమంతరావు, అరుణ, లలితలు మాట్లాడారు. తెలుగు భాష యొక్క గొప్పదనం, వైభవం గురించి వారు తెలియపరిచారు.తెలుగు అనేది ఎన్నో రాజులు మెచ్చిన రాజభాష అని, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారు పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ కుమారి, డైరెక్టర్ డా. అన్వర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.



# భాష్యం ఒడిలో దోషం లేని భాష తెలుగు!

- తెలుగు భాష గది భాష్యం బడి!
- భాష్యంలో భాషోద్యమం!
- భాష్యం సీఈఓ బెల్లంకొండ అనిల్‌కుమార్!









**ఆదోని,ఆగస్టు20(నవభూమి ప్రతినిధి):** భాష్యం విద్యా సంస్థలలో దోషం లేని వాడుక భాష తెలుగు అని భాష్యం విద్యా సంస్థల సీఈఓ బెల్లంకొండ అనిల్ కుమార్ గర్వంగా తెలిపారు. ఆధునిక తెలుగు మానవుడు ఎలా చదవాలి?ఎలా రాయాలి?ఎలా అర్థం చేసుకోవాలి? భాష మయమైన ప్రయాణం ఎలా చెయ్యాలో దారి చూపిన తెలుగు వెలుగు గిడుగు అని బెల్లంకొండ అనిల్‌కుమార్ తెలిపారు. గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఆనవాయితీగా సాగుతోన్న తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం భాష్యం బ్రాంచ్ 1లో ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ సురేంద్రబాబు అధ్యక్షత వహించిన సభలో భాష్యం సీఈఓ బెల్లంకొండ అనిల్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషాదినోత్సవాన్ని కొందరు మొక్కుబడిగా చేస్తారని, భాష్యం విద్యా సంస్థలు మాత్రం భాషానురక్తితో మొక్కుగా భక్తితో చేస్తాయని తెలిపారు. మనమందరం రాసే తెలుగు భాష వెనక ఆయన స్వేదం ఉంది. నిత్యం తలచుకోవాల్సిన మహనీయుడు గిడుగు అని అని భాష్యం సీఈఓ బెల్లంకొండ అనిల్‌కుమార్ అన్నారు. ప్రిన్సిపాల్ సురేంద్రకుమార్ మాట్లాడుతూ పండితులు, కవులు,వారికి మాత్రమే అర్థమయ్యే గ్రాంథిక భాష మయమైన తెలుగు వాతావరణంలో పుట్టి పెరిగిన వాడు గిడుగు. ఈ విధానం ఇదే రీతిలో కొనసాగితే, సామాన్యుడికి జ్ఞానఫలాలు ఎప్పుడు అందాలి? భాష ఎప్పుడు వికాసం చెందాలి? జనబాహుళ్యం ఆ భాషకు ఎన్నడు దగ్గరవ్వాలని మదనపడి మన కోసం ఆలోచించిన దార్శనికుడు గిడుగు అని ప్రిన్సిపాల్ సురేర్రదబాబు అన్నారు. లిటిల్ ఛాంప్స్ ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ మనం రాసే భాష, పుస్తకాల్లో, పత్రికల్లో, ఉపన్యాసాల్లో కనిపిస్తున్న భాష, మనల్ని కదిలిస్తున్న భాష గిడుగు చేసిన త్యాగాలు, వేసిన మూలాల ఫలమేనని ప్రతి ఒక్కరూ విశ్వసించాలని శిరీష కోరారు. తెలుగు ఉపాధ్యాయుడు మహేశ్వరచారి మాట్లాడుతూ సామాన్యుడి చెంతకు తెలుగు భాషను చేర్చాలని రంగంలోకి దిగిన చిచ్చర పిడుగు గిడుగు అని కొనియాడారు. మరో తెలుగు ఉపాధ్యాయురాలు జయలక్ష్మీ మాట్లాడుతూ కొండలు కోనలు తిరిగి భాషను భాషను సామాన్యుడికి చేర్చిన అసామాన్యుడు గిడుగు అని అన్నారు. మరో తెలుగు ఉపాధ్యాయురాలు సువర్ణ మాట్లాడుతూ అందరికీ అర్థమవ్వాలనే తపన తప్ప, ఎన్నడూ గిడుగు గ్రాంథిక భాషను వ్యతిరేకించలేదని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ఎన్ని భాషలు నేర్చినా భాష్యం ఒడిలో చేరుతుండటం ఎంతయినా అభినందనీయమని ఉపాధ్యాయురాలు సువర్ణ అన్నారు. కాగా కార్యక్రమంలో భాష్యం విద్యార్థులు అష్టదిగ్గజ కవులు, శ్రీకృష్ణదేవరాయలు, తెలుగు తల్లి వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణదేవరాయల వేషధారణలో రక్షజ్ఞ, తెలుగు తల్లి వేషధారణలో హరిప్రియలను ప్రిన్సిపాల్ సురేంద్రకుమార్, వైస్ ప్రిన్సిపాల్ భార్గవ్‌పవన్, మంజునాథ్‌లు అభినందించారు. తెలుగు ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఏది ఏమయినా తెలుగు జ్యోతి వెలిగింది...భాష్యం బడి మురిసింది!

### అన్న క్యాంటీన్లలో,మున్సిపాలిటీలలో

# పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి



**అనంతపురం,ఆగస్టు 29 నవభూమి బ్యూరో:** అన్న క్యాంటీన్లలో, మున్సిపాలిటీలలో పరిశుభ్రత, ఇతర అంశాల్లో అనంతపురం జిల్లా రాష్ట్రంలో టాప్ -6 లో ఉండేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, మున్సిపాలిటీలలో శానిటేషన్, ఇరిగేషన్, ఐసిడిఎస్, యూరియా, విద్యుత్ శాఖ, ఏపీఐఐసి భూ సమస్యలు, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓలు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, తదితర శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల అమలులో రాష్ట్రంలో అనంతపురం జిల్లా 4వ స్థానంలో నిలవడం పట్ల మున్సిపల్ కమిషనర్లకు అభినందనలు తెలిపారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాణ్యత మరింత పెంచాలన్నారు. సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించి మున్సిపల్ సేవల పరిధిలో రోజు ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్నారా, మీ పరిధిలో చెత్తకుప్పలను 24 గంటలలోపు తొలగిస్తున్నారా లేదా, మున్సిపాలిటీలో డ్రైనేజీలు పరిశుభ్రం చేస్తున్నారా అన్న అంశాలకు సంబంధించి మరింత పురోగతి చూపించాలని, పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్లు పరిశీలన చేయాలన్నారు. రోజు ఇంటి నుంచి చెత్త సేకరించాలని, డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ అంశంలో జిల్లా రాష్ట్రంలో టాప్ 6 లో ఉండేలా పనిచేయాలన్నారు. ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో 304 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉండగా, ప్రతి చెరువులకు నీరు నింపేలా, భూగర్భజలం పెంచేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. వచ్చే వారం రోజుల్లో 50 చెరువులకు నీరు నింపేలా చూడాలని మైనర్ ఇరిగేషన్ ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని దానిని కొనసాగించాలని, రైతు సేవ కేంద్రాలు, డిసిఎంఎస్ లలో అవసరమైన చోట ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు సేవ కేంద్రాలలో, ప్రైవేట్ చోట ఎరువుల అమ్మకాలపై విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు మానిటర్ చేయాలన్నారు. ఎరువుల అమ్మకాలను రికార్డ్ చేస్తున్నారా లేదా అనేది చూడాలని, ఎక్కడైనా ఎరువుల నిల్వ అయిపోతే వెంటనే తెలియజేయాలన్నారు. ఒక హెక్టార్ కు ఎంత ఎరువులు కావాలి అనేది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జాయింట్ టాస్క్ ఫోర్స్ తోపాటు తాము కూడా క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం జరుగుతుందని, అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో 21 సబ్ స్టేషన్ లో ఉండగా, వాటి చుట్టూ భూమి తీసుకుని సోలార్ ప్లాంట్లు పెట్టి గ్రీన్ ఎనర్జీని జనరేట్ చేయడం కోసం పీఎం కుసుమ్ కింద 111 మెగావాట్ల సోలార్ జనరేషన్ కోసం అవసరమైన 499.5 ఎకరాలకు సంబంధించిన భూమి అవసరమవుతుందని, ఇందుకు సంబంధించి ప్రైవేట్ భూమిని రైతుల దగ్గర కొంటామని కంపెనీ వారు చెబుతున్నారని, ఇందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో తాము కూడా ఒక సబ్ స్టేషన్ తనిఖీ చేయడం జరుగుతుందని, ఆర్డీఓలు కూడా వారి పరిధిలో సబ్ స్టేషన్లను తనిఖీ చేయాలని, వారం రోజుల్లోపు భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఏపీఎస్పీసీఎల్ పరిధిలో ఆల్ట్రా మెగా సోలార్ పార్క్ కోసం అవసరమైన భూమిని సేకరించాలన్నారు. గుంతకల్లు, సింగనమల, రాయదుర్గం నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కుల కోసం ఒక్కోచోట 50 ఎకరాల భూమిని గుర్తించాలని తహసీల్దారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మైపాడు గెట్ మిత్రమండలి గణేష్ ఉత్సవ కమిటీ

- ఆధ్వర్యంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు





**నెల్లూరు,ఆగస్టు 29,(నవభూమి):**:మైపాడు గేట్ మిత్ర మండలి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29, 30,31వ తేదీలలో ఐదు రోజులపాటు వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ మొదటిరోజు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మైపాడు గెట్ మిత్రమండలి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ లో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29, 39,31 వ తేదీలలో 5 రోజులపాటు వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొదటిరోజు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజ నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రెండవ రోజు ఉట్టి మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మూడవ రోజు లక్ష్మీ గణపతి హోమము నిర్వహించడం జరుగుతుందని,నాలుగవ రోజు అన్నదానం కార్యక్రమం, ఐదవ రోజు లడ్డు వేలం పాట కార్యక్రమం తో పాటు ప్రత్యేక వాహనంలో వినాయకుని స్వామిని ఏర్పాటు చేసి.. ప్రత్యేకంగా పూల అలంకరణ చేసి.. మేల తాళాలతో బాణా సంచాల కాలుస్తూ.. అత్యంత వైభవంగా ఊరేగింపు అనంతరం నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వినాయకుని స్వామి నిమర్జనం కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని.. వినాయకుని స్వామికి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ వినాయక చవితి వేడుకల్లో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అశోక్, సునీల్, మదన్,సాయి,అభి,నితీష్ శ్రీను,మైపాడు గేట్ మిత్రమండలి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ సభ



**బాపట్ల, ఆగస్టు 29 (నవభూమి):** బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 162వ జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవ సభ ఘనంగా జరిగింది.సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వం పాఠ్యపుస్తకాలు గ్రాంధిక భాషలో ఉండటంతో విద్యార్థులకు అవగాహన కష్టంగా ఉండేదని, పాఠ్యపుస్తకాలు వ్యవహారిక భాషలోకి మారటంతో విద్య అందరికీ సులభమైందని పేర్కొన్నారు.ప్రజాకవి డాక్టర్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ గిడుగు లిపిలేని సవర భాషకు లిపి కనుగొన్నారని, నిఘంటువు కూడా రూపొందించారని తెలిపారు. కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం గిడుగును “రావు సాహెబ్”, “కైసర్-ఎ-హింద్” బిరుదులతో సత్కరించిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సభలో ఎం. జాకబ్, మర్రి మాల్యాద్రి రావు, దగ్గుమల్లి శామ్యూల్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె. కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక శారీరక ఆరోగ్యం

### మై భారత్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం






**అనంతపురం ఆగస్టు 29 నవభూమి:**భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మైభారత్ ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మై భారత్ మీటింగ్ హాల్ నందు జాతీయ క్రీడా దినోత్సవం ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ ఇన్స్పెక్టర్ విజిలెన్స్ ఏపీ.టీ.ఎస్ ఏ. విశ్వనాథ చౌదరి, ఏపీ ఫుట్బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. వేణుగోపాల్, మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జి గోవర్ధన్ శ్రీనివాసులు, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, నరేంద్ర మోదీ విచార్ మంచ్ స్టేట్ ప్రెసిడెంట్ ఎంబి మహేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సత్య సౌమ్య,రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయ మారుతి, రుద్రయ్య, వ్యాయామ అధ్యాపకులు దాదావలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న అతిథులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడల ద్వారానే మానసిక శారీరక ఆరోగ్యం కలుగుతుంది అని పేర్కొన్నారు. అలాగే హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ భారత దేశానికి క్రీడల ద్వారా కీర్తి ప్రతిష్టతలు తెచ్చి పెట్టినందుకు ఆయనను జన్మదినం పురష్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం ను నిర్వహించడం జరిగింది. అలాగే భారత ప్రభుత్వం క్రీడల కోసం అనేక అవకాశాలు కల్పిస్తున్నాయి అని పేర్కొనారు. అలాగే ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల పై కూడా ఆసక్తిని పెంచుకొని క్రీడలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ,జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడలలో ప్రతిభ కనబరచిన యువతకు ఘనంగా సన్మానించడం జరిగింది వారిలో ఫుట్బాల్ విభాగంలో అంజలి, నమ్రత, సుస్మిత, వందనా రెడ్డి, సాయి వర్షిత, కబడ్డీ విభాగంలో తేజేశ్వరి, హిమజ, పవన్, షాదిజ, జాను మహేశ్వరి, క్రికెట్ విభాగంలో దీపక్, లాంగ్ జంప్ లో ఐశ్వర్య, రన్నింగ్ లో మధుశేఖర్, రగ్బీ లో గంగాధర్ నాయక్ లను సన్మానించడం జరిగినది.అలాగే పాల్గొన్న యువతీ యువకులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు కార్తీక్, ఇందు, కృతిక, జాతీయ యువ కార్యకర్తలు, యువతీ యువకులు పాల్గొన్నారు

## మహబూబ్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

**ఒంగోలు,ఆగస్టు 29 (నవభూమి):** దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులోని బలరాం కాలనీలోని డి.పి. వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ “వృద్ధులు, దివ్యాంగులు, పేద విద్యార్థులు, నిరుపేదలకు సహాయం చేయడం మా దోస్తీ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం. ఈ విధమైన సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం మా ఆనందం. ఇలాంటి వారికి సహాయం చేయదలచినవారు దోస్తీ ఫౌండేషన్‌ను సంప్రదిస్తే,(8886558999) మా ద్వారా అవసరమైన సహాయం అందిస్తాము” అని మహబూబ్ తెలిపారు.ఆశ్రమ వృద్ధులు భోజనం పండ్లు అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు.






# విలాస్ అక్షరాంధ్ర - అక్షరాస్యతపై వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం

**దెందులూరు ఆగస్టు 29 నవభూమి :** ఏలూరు జిల్లా, దెందులూరు మండలం, మండల పరిషత్ సమావేశ మందిరం నందు మండలాభివృద్ధి అధికారి శ్రీమతి కె.శ్రీదేవి గారి ఆధ్వర్యంలో ఉల్లాస్ 'అక్షరాంద్ర'– అక్షరాస్యతా కార్యక్రమం పై వాలంటీర్లకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి వయోజన విద్య అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమం పై వాలంటీర్లకు అవగాహన కల్పించడం జరిగింది.. మండలంలో స్వయం సహాయక సంఘాలలో ఉన్న 2400 మంది నిరక్షరాస్యును గుర్తించి, మొత్తం మండలంలో 240 మంది వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ అక్షరాస్యత కార్యక్రమం జిల్లా అంతటా సెప్టెంబర్ నెల నుండి మార్చి వరకు నిర్వహించుకోవడం జరుగుతుందని, శిక్షణ కార్యక్రమంలో లెర్నర్స్ కు డిజిటల్ లిటరసీ ఫైనాన్షియల్ లిటరసీ, మరియు ఫంక్షనల్ లిటరసీ అంశాలపై తర్ఫీదు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.. తరువాత ఈ లెర్నర్స్ నేర్చుకున్న అంశాలపై, మార్చి నెలాఖరున పరీక్ష నిర్వహణ ఉంటుందని తెలియజేశారు... ఈసమావేశంలో ఎంపీడీవో కంతేటి శ్రీదేవి మాట్లాడుతూ, ప్రభుత్వం అనేక రకమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది, అవన్నీ సక్రమంగా ఉపయోగించుకోవాలంటే ప్రతి ఒక్కరికి అక్షరాస్యత అవసరమని, మండలంలో ఉన్నటువంటి నిరక్షరాస్యులు అందరూ అక్షరాస్యులుగా వాలంటీర్లు మార్చాలని కోరారు.. ఈ శిక్షణ కార్యక్రమానికి ఏ.పి.యం పి.సురేష్ కుమార్ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇంకా మండల విద్యాశాఖాధికారి ప్రసాద్, ఐసిడిఎస్ పర్యవేక్షకులు చిట్టెమ్మ మరియు వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

# ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**అనంతపురం ఆగస్టు 29 నవభూమి:**ధర్మవరం మార్కెట్ యార్డులో ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ టి. ఎస్.చేతన్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, తహశీల్దార్ సురేష్ బాబు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైన బిజెపి నుండి సాకే ఓబులేసు, వై సి పి నుండి సాయి ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎం.ఆర్ కరీం, జే ఎస్ పి నుండి కే. రామంజనేయులు, బీఎస్పీ నుండి ఎస్.ఆంజనేయులు, సిపిఎం నుండి హరి,తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శులుగా గంగరాజు మోహన్ చంద్

**దెందులూరు . ఆగస్టు 29 నవభూమి :** దెందులూరు నియోజకవర్గానికి చెందినవైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన నీట్ట గంగరాజు నియమితులయ్యారు. స్టూడెంట్ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా పెదవేగి మండలం వంగూరు గ్రామానికి చెందినసింహాద్రి మోహన్ చంద్ నియమితులయ్యారు ఈ మేరకు పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం లిఖిత్ పూర్వక నియామకఆదేశాలు జారీ చేశారు. దెందులూరు.మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులైన ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా గణనాథుని వేడుకలు



**దెందులూరు ఆగస్టు 29 నవభూమి :**ఏలూరు స్థానిక తంగెళ్ళమూడి సీతారామ నగర్ చెరువుగట్టు పై వేంచేసి ఉన్న మూడు గుడుల ఆవరణలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణనాథుని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యావన్మంది భక్తులు పాల్గొని పిండి వంటలతో వండి ఉండ్రాళ్ళు, హారది,పులిహొర,క్షీరన్నం,చక్కెర పొంగలి,పాయసాలతో,అరటిపళ్ళు,కొబ్బరికాయలు,పువ్వులు,పసుపు,కుంకుములతో మండపాలకు విచ్చేసి మొక్కులను చెల్లించుకున్నారు.అర్చకులు విచ్చేసిన భక్తుల వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ,ప్రసాదాలను వితరణ చేశారు.కొబ్బరాకులతో పందిరిలను వేసి పచ్చని మామిడి తోరణాలతో,జెండాలతో వివిధ రకముల పుష్పాలతో మండపాలను అలంకరణ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మాతృభాష మాధ్యమాన్ని కొనసాగించాలి

**కోసిగి.ఆగస్టు29 (నవభూమి):** తెలుగు భాష తీయదనం, తెలుగు భాష గొప్పదనం, చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా,గతమెంతో ఘనకీర్తి కలవాడా.ఈ పాటలు వింటుంటే పులకించని తెలుగోడు వుండడేమో! దేశభాష లందు తెలుగు లెస్స అన్న మాటలు అక్షర సత్యాలు అంటూ తెలుగు భాష దినోత్సవం ను కోసిగి మండలం పల్లెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు దస్తగిరి భాషా అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు కోసిగి టిడిపి మండల అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి గారు, యం.పి.టి.సి సభ్యులు వెంకట రెడ్డి అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి దస్తగిరి భాష లు తెలుగు వ్యవహారిక భాష పితామహులు గిడుగు రామూర్తి మరియు హాకీ క్రీడాకారులు ధ్యా న్ చంద్ చిత్రపటాలకు పుల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాష ఉపాధ్యాయురాలు శ్రీమతి వెంకటలక్ష్మీ తెలుగు భాష ప్రాధాన్యత ను వివరిస్తూ తెలుగు భాష ను మాట్లాడేటప్పుడు శరీరంలో నాడీ కణాలన్నీ ఉత్తేజితం అవుతాయని, అలాంటి అమ్మభాష ను ప్రేమిస్తూ, అన్యభాషను గౌరవించాలని వివరించడం జరిగింది. .ఆంగ్ల మాధ్యమానికి సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కూడా కొనసాగించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు నాగిరెడ్డి పాఠశాల సిబ్బంది ఆనంద్, శ్రీధర్ బాబు, నాగేంద్ర ప్రసాద్,శాంతన్న, వెంకటేష్, వరలక్ష్మీ లు పాల్గొన్నారు.



# పారదర్శకంగా మెగా డీఎస్సీని నిర్వహించాం

- 14 ఏళ్ల సీఎం హెూదాల్లో 13 సార్లు డీఎస్సీ జరిపిన ఘనత చంద్రబాబు
- మాజీ సీఎం జగన్ డీఎస్సీ ఇస్తానని యువతకు మోసం చేశారు
- టీచర్లకు ఇబ్బంది పెట్టి ధర్నా చేసే పరిస్థితికి తీసుకొచ్చిన వైసీపీ
- అమ్మకు, చెల్లికి, ప్రజలకు మోసం చేసిన జగన్



**ఎమ్మిగనూరు ఆగస్టు 29 (నవభూమి)::** కూటమి ప్రభుత్వం 16, 347 మెగా డీఎస్సీని దిగ్విజయంగా పూర్తి చేసిందని ఇందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం డీఎస్సీకి సమాధి కట్టిందని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ డిఎస్సి అసలు పట్టించుకోకుండా ఒక్క నోటిఫికేషన్ కూడా ప్రకటించడలేదన్నారు. దొడ్డిదారిన యువత బాగు పడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియ ను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనికి వైసిపి పార్టీ ఓర్వలేక బురద చెల్లుతున్నారని మండిపడ్డారు. నాడు నేడులో కేవలం రంగులు పూసి అవినీతి చేసి దండుకున్నారన్నారు. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తంగా తయారు చేసిన వైసీపీ 14 నెలల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రక్షాళన చేస్తున్నారన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హెూదాల్లో 13 సార్లు డీఎస్సీ జరిపి 1 లక్ష 80 వేల 208 పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. 2014-2019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాలీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభారతి టీచర్ పోస్టులుభర్తీ చేశామన్నారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా.. తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. అలాగే ఎమ్మిగనూరు ప్రాంతానికి రైల్వే లైన్ కేంద్ర ప్రభుత్వం డిపిఆర్ సిద్ధం చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై

# విచారణ చేసి నివేదిక సిద్ధం చేయండి




**నెల్లూరు,ఆగస్టు 29,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ శుక్రవారం ఎమ్మెల్యేలు,నుడా,కార్పొరేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.పలు శాఖల విభాగాధిపతులతో కీలక అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ చేసిన అక్రమాలను మంత్రికి ఎమ్మెల్యేలు వివరించారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి నివేదిక సిద్ధం చేయమని మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివ డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నివ్యవస్థలను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు.అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీలని నిర్వీర్యం చేసిందని,ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండానే డబ్బులు డ్రా చేసేసిందని దుయ్యబట్టారు. దీనిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఎమ్మెల్యేలు కోరారగా త్వరలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఎవరూ నష్టపోకూడదని ఎల్ ఆర్ ఎస్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు. సెట్ బ్యాక్స్,లేఔట్లు,బిల్డింగ్స్ కి అనేక అనుమతులు, అవకాశాలు ఇచ్చామని తెలిపారు.దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ లో వచ్చిన మొత్తాన్ని ఆ నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.కొత్త లేఔట్స్ లో 10 శాతం స్థలం పార్క్,దేవాలయాలకు వదిలేయాలని స్పష్టం చేశారు.అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి,కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు.ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆనంద్,జేసీ కార్తీక్,ఆర్డీవో అనూష,కమీషనర్ నందన్,కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ,ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కావ్య క్రిష్ణారెడ్డి,ఇంటూరి నాగేశ్వర రావు,నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,రూరల్ టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,తదితరులు హాజరయ్యారు.

# రైతుల పక్షపాతి 'కూటమి ప్రభుత్వం'

- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరులో అట్టహాసంగా ఏఎంసీ చైర్మన్,సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం



**నెల్లూరు,ఆగస్టు 29,(నవభూమి)::**నెల్లూరు జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లోని పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో అట్టహాసంగా జరిగింది.ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. మంత్రితో పాటు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టీడీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నెల్లూరు మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ గా మనుబోలు శ్రీధర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ గా రాపూరు చంద్ర శేఖర్ లతో పాటు మరో 13 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఏఎంసీ నూతన చైర్మన్, డైరెక్టర్లను మంత్రి నారాయణ అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు మార్కెటింగ్ కమిటీ లాభదాయకంగా ఉండేందుకు కృషి చేయాలని సూచించారు.కష్టం చేసిన ప్రతిఒక్కరికి ఎప్పటికైనా మంచి రోజులు ఉంటాయని భరోసా ఇచ్చారు. 1971లో మార్కెటింగ్ కమిటీ తొలిసారి ఏర్పడిందని గుర్తు చేశారు.నూతన కమిటీ రైతులు, వ్యాపారులకు అనుసంధానంగా పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ లక్ష్యాలను ఛేదించాలని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని స్పష్టం చేశారు.మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నట్టు తెలియజేశారు.ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అమలు చేసామన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పు తీరుస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందన్నారు.గతప్రభుత్వ నిర్వాకం వల్ల పారిశ్రామిక వేత్తలు వెళ్లిపోయారని,అయితే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ కృషిచేస్తున్నారని భరోసా ఇచ్చారు.20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందు కెళుతున్నామన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అపార అనుభవంతో ఆర్థిక పరిస్థితులు గాడిలో పడుతున్నాయని భరోసా ఇచ్చారు.వైఎస్సార్సీపీ ఆపేసిన అమృత్ స్కీమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసి అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు.జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ సభ్యులు రైతుల అభిమానాన్ని పొందాలని సూచించారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రురల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి,డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్,టీడీపీ నేత విజయ భాస్కర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు,కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,టీడీపీ,బీజేపీ, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం









**దెందులూరు ఆగస్టు 29 నవభూమి :** శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల గోపన్నపాలెం లో జాతీయ క్రీడా దినోత్సవం-2025 కార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ క్రీడా దినోత్సవం ప్రాముఖ్యతను హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన సూచనల మేరకు 'ఏక్ ఘంటా, ఖేల్ కే మైదాన్ మైన్' (ఒక గంట, ఆటల మైదానంలో) అనే మోటోతో క్రీడలు మరియు ఫిట్నెస్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. గత మూడు రోజులుగా కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు పోటీలు నిర్వహించడం జరిగింది అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం మీద వకృత్వ పోటీ నిర్వహించడం జరిగింది. అందులో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవం ప్రతిజ్ఞను అందరితో చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై పోల్ రెడ్డి, డాక్టర్ దిలీప్ కుమార్ సొంగ శ్రీ డి రత్నబాబు పాల్గొనడం జరిగింది.

# కంప్యూట రైజేషన్పై రైతులకు అవగాహన సదస్సు





**ఉప్పలగుప్తం(నవభూమి):** ఉప్పలగుప్తం డిసిసి బ్యాంక్ పరిధిలోని ఉప్పలగుప్తం పిఎసిఎస్ నందు ప్యాక్స్ కంప్యూటరైజేషన్ సొసైటీ కంప్యూటరీకరణ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి సహకారసంఘ చైర్ పర్సన్ చిక్కం ఉమా మహేశ్వరరావు , పాలకవర్గము సభ్యులు బొంతు లక్ష్మీనారాయణ, కుంచె నాగేంద్ర ప్రసాద్ బ్యాంకు మేనేజర్ శర్మ, సూపర్వైజర్ నరేష్ , సంఘ సిఇఓ ఆకుల సూర్యప్రభాకరరావు మరియు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. బ్యాంకు మేనేజర్ ,సూపర్వైజర్ నరేష్ పీఏసీఎస్ సీఈవో ఆకుల సూర్యప్రభాకరరావు పిఎసిఎస్ కంప్యూటరైజేషన్ క సంబంధించిన విషయాలను సంఘ సభ్యులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం వెంకటకృష్ణ, చిక్కంపెద్దబ్బులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణలో కొనసాగుతున్న గణేష్ పూజలు

**ఆదోని,ఆగష్టు29(నవభూమి ప్రతినిధి):** నారాయణ ఉన్నత పాఠశాలలో గణేష్ పూజలు మూడో రోజు కూడా కొనసాగాయి. ఆకర్షణీయమైన పందిళ్లలో గణనాథుడు కొలువుదీరాడు. రేపు గణనాథుని నిమజ్జనం చేసేందుకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ, నిస్వార్థ సేవల వల్ల సమాజంలో సామరస్య పూరిత వాతావరణం నెలకొంటుందని నారాయణ పాఠశాల ఏజీఎం రమేష్కుమార్ అన్నారు. ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీరెడ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవంలో ఎక్కడా కూడా సాంస్కృతిక కాలుష్యం ఉండకూడదని భక్తిప్రపత్తుల మధ్య గణేష్ విగ్రహాలు వాడవాడలా కదలాలని ఆకాంక్షించారు. పూజా కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శనివారం
30 ၊ ఆగస్టు ၊ 2025

## గణనాథుని దర్శించుకున్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు,ఆగస్టు 29,(నవభూమి)::**నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధి 16వ డివిజన్ ఆదిత్య నగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సందర్శించారు. వినాయకుని దర్శనానికి విచ్చేసిన మంత్రి నారాయణకు స్థానిక ప్రజలు,గణేష్ మండప నిర్వాహకులు ఘనంగా సాధర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని ఆశీర్వచనాలను అర్చక పండితులు మంత్రి నారాయణ కు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అక్కడ ఉన్న భక్తులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. మంత్రి నారాయణతో ఫోటోలు దిగేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తూ ముందుకు వచ్చారు.ఎంతో భక్తి శ్రద్ధలతో మండపాన్ని ఏర్పాటు చేసి గణనాథునికి విశేష పూజలు నిర్వహిస్తున్న గణేష్ కమిటీ నిర్వాహకులను మంత్రి నారాయణ అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్,టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సుబ్బారావు,టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి,16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ సాయి,టిడిపి ముఖ్య నేతలు నాయకులు,పాల్గొన్నారు.



## అయ్యప్ప రాజుగూడెం యాదవుల పేటలో ఘనంగా వినాయకుని నిమజ్జన కార్యక్రమం



**దెందులూరు ఆగస్టు 29 నవభూమి :** లింగపాలెం మండలం అయ్యప్పరాజు గూడెం శివారు గొల్లగూడెంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జనా కార్యక్రమం అంగరంగ వైభవంగా కనుల పండుగ జరిగింది. యాదవ పేట ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున కోలాటం భజనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని శ్రీనివాస హార్వెస్టర్ సరఫరా అధినేత పేరం శ్రీనివాసరావు గుబ్బల మంగమ్మ దంపతులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేరం గ్రీష్మ, పేరం హర్షవర్ధన్ యాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ఉండ్రాజవరంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### గణనాథుని సేవలో పలువురు ప్రముఖులు



**దెందులూరు,ఆగస్టు 29 నవభూమి :** విఘ్నాలు తొలగి రైతులందరూ ఉండ్రాజవరం ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని పోతునూరు గ్రామపంచాయతీ శివారు ఉండ్రాజవరం ఎంపీటీసీ సున్నా నరేష్ దంపతులు ఆ గణనాథుని కోరారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా స్వామివారికి కుటుంబ సమేతంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన కోసిగి కేజీబీవీ విద్యార్థినిలు



**కోసిగి ఆగస్టు 29( నవభూమి):** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఇటీవల ఆదోనిలో జరిగిన ఆదోని జోనల్ స్థాయి అథ్లెటిక్స్‌లో కోసిగి కేజీబీవీ విద్యార్థులు పలు ఆటోలో తమ సత్తా చాటి విజేతలుగా నిలిచారని కేజీబీవీ ప్రిన్సిపాల్ షభానా బాను , పిఈటి సుమలు తెలిపారు. ఆదోని జోన్ కింద జరిగిన ఈ అథ్లెటిక్స్ సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన కబడ్డీ ఆటలో తమ సత్తా చాటి విద్యార్థినిలు రన్నర్లుగా నిలిచారు. అలాగే ఖో,ఖో పోటీల్లో గెలుపొంది మూడో స్థానం నిలిచారు. ఎనిమిది వందల మీటర్ల లో మొదటి స్థానం, నూరు మీటర్లలో రెండో స్థానం, 4ఐ100 లోమొదటి స్థానం అలాగే 4ఐ400 లో మూడవ స్తానం కైవసం చేసుకున్నారు.అలాగే లాంగ్ జంప్ లో మూడవ స్తానం జావ్ లైన్ త్రోబాల్లో మూడవ సాదించడం జరిగింది. దీంతో ఆటల పోటీలకు పుట్టినిల్లు అయిన కోసిగి మండలం పేరు ప్రతిష్టలు మరో సారి కెజిబివి విద్యార్థినీలు చాటి చెప్పారని పలువు కొనియాడారు.

## సమయ పాలన పాటించని రైతు సేవా కేంద్రం సిబ్బంది

**కోసిగి.ఆగస్టు 29 (నవభూమి):** కోసిగి మండలం పరిధిలోని పెద్ద బొంపల్లి గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ఒక వైపు రైతులకు, పాడి పంటలకు సంబంధించి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ ఉంటే కొంతమంది అధికారుల వల్ల అధికాస్త నీరుగారి పోతుంది. పెద్ద బొంపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు తన ఆవు దూడకు బాగాలేదని రైతు సేవా కేంద్రానికి తీసుకెళ్ళితే అక్కడ విధులు నిర్వహిస్తున్న పశువులకు సంబంధించిన ఏ హెచ్ ఏ మద్యాహన్నామే రైతు సేవా కేంద్రానికి తాళం వేసుకొని వెల్లుపోయారని, కనీసం అంబులెన్స్ కూడా అందుబాటులో లేకపోవడం ఏమి చేయలేక తమ దూడను ఇంటికి తీసు కెళ్లినట్లు ఆరైతు ఆరోపించారు.సమయపాలన పాటించని రైతు సేవ కేంద్రం సిబ్బందిపై పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.ఈ విషయమై ఏ హెచ్ ఏ ను వివరణ కోరాగా తాను ఎమ్మిగనూరు లో గణేష్ నిమజ్జనం ఉన్నందువల్ల రైతు సేవా కేంద్రానికి తాళం వేసి తొందరగా వెళ్లిపోయినట్లు తెలిపారు.



### గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి,

## కనీస వేతనం 21 వేలు ఇవ్వాలి:సీఐటీయూ




**చింతూరు నవభూమి :** గ్రామపంచాయతీ కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ ఐదు నెలల వేతన బకాయిలు చెల్లించాలని, మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగా కనీస వేతనాలు 21 వేలు ఇవ్వాలని, 551 జీవో అమలు చేసి గుర్తింపు కార్డులు,పిఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు,గ్రీన్ అంబాసిడర్లు ఉన్నారని, ఒకే రకమైన పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగా 21 వేలు సమానంగా వీరికి వేతనాల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇచ్చే వేతనాలు కూడా హెచ్చుతగ్గులు ఉన్నాయని, కొంతమందికి 6 వేలు నుండి 12 వేల వరకు వేతనాలు చెల్లించడం జరుగుతుందని, ఒకే రకమైన వేతనాల చెల్లింపులో అధికారులు నిర్లక్ష్యం గా ఉన్నారని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతూ కుటుంబ పోషణ కష్టంగా మారిన నేపథ్యంలో ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వాలు మరిచిపోతున్నాయని అన్నారు. అతి తక్కువ వేతనాలతో కూడిన వర్కర్లకు నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉండడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. మండల కేంద్రంలో పరిశుభ్రంగా ఉండేందుకు వర్కర్ల శ్రమ పెట్టాలి, కానీ కార్మికులు పొట్ట నింపుకునేందుకు అవసరమైన వేతనాల చెల్లింపులో మాత్రం అధికారుల నిర్లక్ష్యం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి, కనీస వేతనాలు 21వేలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, కోర్టు తీర్పులు , 551 జీవో ని అమలు చేసి పిఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి గంగరాజుకు అందించారు. వేతనాలు త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని, మిగతా డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు సీసం సురేష్, ముట్టం రాజయ్య, కారం నాగేష్, పంచాయతీ కార్మికులు రాజమ్మ, రాములమ్మ, శారద, వెంకమ్మ, దుర్గ, మూర్తి, నాగరాజు, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం

- క్రీడలు వ్యక్తిగత వికాసానికి కూడా దోహదపడతాయి
- బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.పి ప్రసూన రాణి



**బాపట్ల - నవభూమి :** క్రీడలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి ప్రసూన రాణి అన్నారు. విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహించబడిన జాతీయ క్రీడా దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడలు విద్యార్థులలో అంతర్లీనంగా ఉండే సామర్థ్యాన్ని వెలికితీసే అసాధారణ ప్రక్రియలని, వారి మేధోసంపత్తిని పెంపొందింపజేసే శక్తి వాహకాలనీ, అవి ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింపజేస్తాయన్నారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యాన్ని ఇవ్వాలన్నారు. క్రీడల పోటీలలో పాల్గొనడం ద్వారా విజయాలను సాధించి జాతి గౌరవాన్ని పెంపొందింప జేయాలన్నారు. తమ కళాశాల విద్యార్థులు అయోధ్యలో జరిగిన జాతీయ క్రీడలలో షటిల్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్ అథ్లెటిక్స్ పోటీలలో రాణించడం గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తొలుత ధ్యాన్ చంద్ చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించి విద్యార్థుల చేత "శారీరకంగా ఆరోగ్యంగా, మానసికంగా బలంగా, భావోద్వేగ పరంగా సమతుల్యంగా ఉంటామని, ప్రతిరోజు కుటుంబం , స్నేహితులను క్రీడలు , ఫిట్నెస్ కార్యకలాపాలలో ఆడటానికి , పాల్గొనటానికి ప్రోత్సహిస్తామని, ఆడే ఆటలో శ్రేష్టత గౌరవం , స్నేహం వంటి ఒలింపిక్ విలువలను పొందుపరచడానికి ప్రయత్నిస్తామని" ప్రతిజ్ఞ చేయించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి డా. పులి మోహనరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వై. అంకమ్మ, మహిళా ఫిజికల్ డైరెక్టర్ బి. మౌనిక, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కోస్ట్ గార్డు రమణారెడ్డికి

## బిజెపి నాయకుల ఘన సన్మానం

- ఆర్ఎస్ఎస్ శిక్షణ పొందిన వ్యక్తులకు ధైర్య సాహసాలు, క్రమశిక్షణ ఎక్కువ
- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, రామ సుబ్బారెడ్డి





**కాశినాయన ఆగస్టు 29 (నవభూమి):** కలసపాడు మండలం కొండపేట గ్రామానికి చెందినటువంటి పాలకొలను నారాయణరెడ్డి , వీరమ్మ ల కుమారుడైన కోస్ట్ గార్డ్ ఉద్యోగి, ఇటీవల" సిజిసి మెడల్ " సాధించినటువంటి పాలకొలను రమణారెడ్డికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్టి శ్రీనివాసులు మరియు బిజెపి నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యాయులు తిప్పలూరి రామసుబ్బారెడ్డి , మాట్లాడుతూ కోస్ట్ కార్డు ఉద్యోగంలో చేరి కేవలం రెండు సంవత్సరాల అనుభవంలోనే పాకిస్తాన్ సైనికులను ఎదిరించి వారితో వీరోచిత పోరాటం చేసి భారతదేశానికి చెందినటువంటి జాలర్లను విడిపించడంలో రమణారెడ్డి కీలక పాత్ర పోషించాడు అన్నారు. ఇంతటి ధైర్యశాలికి జన్మనిచ్చినటువంటి వారి తల్లిదండ్రుల జన్మ చరితార్థమైనదన్నాడు. రమణారెడ్డి వలన కొండ పేట గ్రామానికే కాకుండా మన జిల్లాకు ,రాష్ట్రానికి కూడా పేరు ప్రఖ్యాతలు వచ్చాయన్నారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు , మాట్లాడుతూ పాకిస్తాన్ దేశానికి చెందిన కోస్ట్ గార్డులు భారతదేశ జలాల లోనికి సుమారు పది కిలోమీటర్లు చొరబడి మన దేశంలో ఉండే మన దేశానికి చెందినటువంటి 7 మంది జాలర్లను వారు బంధించి బలవంతంగా తీసుకెళ్లి సుమారు 10 కిలోమీటర్లు పాకిస్తాన్ జలభాగంలోకి వెళ్లిపోయారన్నారు. ఆ పరిస్థితులలో ఈ విషయం తెలుసుకున్న మన దేశ కోస్ట్ గార్డులు సమయస్ఫూర్తితోనూ, చక్కని ప్రణాళికతోను వెంటనే పాకిస్తాన్ కు చెందినటువంటి 14 మంది జాలర్లను పాకిస్తాన్ జలభాగంలోకి వెళ్లి పట్టుకుని బంధించారన్నారు. ఈ విషయం తెలుసుకున్నటువంటి పాకిస్తాన్ కోస్ట్ గార్డ్ అధికారులు మన దేశ ఒత్తిడికి తలవగ్గి చర్చలకు వచ్చి మన దేశ సైనికులను విడుదల చేశారన్నారు. రమణారెడ్డి చిన్నతనంలోనే ఆర్ఎస్ఎస్ శిక్షణ పొందినందువలననే ఇంతటి ధైర్య సాహసాలు ఆయన సొంతం అయినాయన్నారు. ఆర్ఎస్ఎస్ శిక్షణ పొందినటువంటి వ్యక్తికి ధైర్యసాహసాలు ,క్రమశిక్షణ, సమయస్ఫూర్తి మెండుగా ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. పాలకొల్లు రమణారెడ్డికి మరియు వారి తల్లిదండ్రులకు శాలువా, పూలమాలతోసన్మానం చేసి కొండపేట గ్రామం అంతా జాతీయ జెండాలు పట్టుకొని గ్రామస్తులు అందరితో కలిసి భారత్ మాతాకీ జై, వందేమాతరం, జైశ్రీరామ్ , జై వినాయక వంటి నినాదాలతో ఊరేగింపు జరిగినది అన్నారు. ఈ సందర్భంగా ఇదే కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రముఖ సంఘసంస్కర్త, సమాజ సేవకుడు బిఎస్ నారాయణరెడ్డి గారిని బిజెపి నాయకులు మరియు గ్రామస్తులు అందరూ కలిసి శాలువాతో సన్మానించారు.ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో కలసపాడు మండల బిజెపి అధ్యక్షులు రామిరెడ్డి రవీంద్రారెడ్డి, తెలుగుదేశం బీసీ సెల్ జిల్లా కార్యదర్శి నవీన్ కుమార్, బిజెపి సీనియర్ నాయకుడు కల్లూరి విజయ భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు రవీంద్ర, కిరణ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవా సేవలు

**బాపట్ల - నవభూమి :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పాతూరు ఒక నిరు పేద కుటుంబం కు 10 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని,షేక్ ఇబ్రహీం,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పఠాన్ కరిముల్లా,రియాజ్ బేగ్,షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న 'సిద్దు బ్రదర్స్'





**నెల్లూరు,ఆగస్టు 29,(నవభూమి):**వినాయక చవితి పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని సత్యనారాయణపురం సెంటర్ వద్ద ఒకటో వీధిలోని ఏసీనాయుడు నగర్ ప్రాంతంలో స్థానిక యువకులు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.వినాయక చవితి పండుగలో భాగంగా నెల్లూరు నగరంలోని సత్యనారాయణపురం సెంటర్ వద్ద ఒకటో వీధిలోని ఏసీ నాయుడు నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర ఎస్ వి ఆర్ ల్యాండ్స్ డెవలపర్స్,బిల్డర్స్ అధినేత సిద్దు సుబ్బారెడ్డి, సిద్దు రమణారెడ్డిల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్ విఆర్ ల్యాండ్స్ డెవలపర్స్,బిల్డర్స్ అధినేత సిద్దు సుబ్బారెడ్డి, సిద్దు రమణారెడ్డిలకు స్థానిక యువకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్ విఆర్ ల్యాండ్స్ డెవలపర్స్,బిల్డర్స్ అధినేత సిద్దు సుబ్బారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని సత్యనారాయణపురం సెంటర్ వద్ద ఒకటో వీధిలోని ఏసీ నాయుడు నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని.. అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వినాయకుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మురళి,కుమార్,మదన్, ప్రవీణ్, స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్న వేమిరెడ్డి బ్రదర్స్



**నెల్లూరు,ఆగస్టు 29,(నవభూమి)::**శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి 35వ ఆరాధన సందర్భాన్ని పురస్కరించుకొని బాద్రపద శుద్ధ షష్టితిథి శుక్రవారం నెల్లూరు నగరంలోని కిసాన్ నగర్ సింహపురి కాలనీ ప్రాంతంలో పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది.స్వామివారి పాద రేణువు మణి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి.. మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ప్రత్యేకంగా పూజలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు లెక్కల వెంకట్ రెడ్డి,డివిజన్ అధ్యక్షురాలు కోమరి విజయమ్మ, వేణుగోపాల్, టిడిపి నేతలు ముడియాల నారాయణరెడ్డి,అర్చక స్వాములు శీను గొట్టిపాటి కృష్ణ,పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడండి

### అఖిలపక్ష రాజకీయ పార్టీలు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల మండలంలోని తూర్పు బాపట్ల ,పడమర బాపట్ల రెవెన్యూ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని భూమిలేని నిరుపేదలకు కేటాయించాలని బాపట్ల మండలం తాసిల్దార్ని కోరుతూ, బీఎస్పీ పార్టీ బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు మాట్లాడుతూ తూర్పు బాపట్ల పడమర బాపట్ల పరిధిలో మాజీ ప్రజా ప్రతినిధులు ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములు స్వాదినం చేసుకొని,భూమిలేని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు కూలీ సంఘం(ఏ ఎల్ కె ఎం ఎస్ ) రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న ఎక్స్ ఎంపీ మాదాల నారాయణస్వామి కాలనీ వాసులకు ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భూ బదిలీ నిషేధిత చట్టం1977, ప్రకారం , ఉమ్మడి గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎన్ యువరాజ్ ఇచ్చిన జడ్జిమెంట్ ను అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన శక్తి రాష్ట్ర నాయకులు శీలం రోజన్ బాబు, బీఎస్పీ నాయకులు పాలపర్తి సంతమ్మ, కోప్పూరి రాజారావు, వేపూరి జోసఫ్, తగరం రవికుమార్, మంచాల ఆనంద్ ఉదయ్ కిరణ్, సిపిఎం పార్టీ కోలా శరత్ తదితరులు పాల్గొని నినాదాలు చేశారు.



# కోసిగిలో ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**కోసిగి.ఆగస్టు (నవభూమి):** కోసిగి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల కమిటీ నాయకులు వీరేష్ ,రాముడు లు శుక్రవారం హార్టికల్చర్ అధికారులు అపర్ణ మేడం విలేజ్ అర్టికల్చర్ అధికారి ఇందిరా మేడం వినతి పత్రం ఇ వ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోసిగి మండలంలో వందలాది ఎకరాల్లో రైతులు ఉల్లి పంటను సాగు చేస్తున్నారని ఉల్లి పంట సాగుకు ఎకరాకు 50 వేల నుండి 70 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారని వారు అన్నారు ఉల్లి కి కుళ్ళు తెగులు సోకడంతో దిగుబడి తగ్గిందని మరోవైపు కాస్త కూసో వచ్చిన దిగుబడికి మార్కెట్లో ధర పడిపోవడంతో పంట కోసం పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు రావడంలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు చాలామంది రైతులు ఉల్లి పంటను మార్కెట్ కు తీసుకుపోకుండా పొలాల్లోనే దున్నివేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని కోసిగిలో ఏర్పాటు చేసి క్వింటాల్ 1200 రూపాయలు ప్రకారం కొనుగోలు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలని అదేవిధంగా నష్టపోయిన ఉల్లి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రైతులు ప్రకాష్ నరసింహులు బసన్న ఈరన్న తదితరులు పాల్గొనడం జరిగింది

## కార్డినల్ ఓస్వాల్డ్ గ్రేసియస్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపిన దెందులూరు ఎమ్మెల్యే

### చింతమనేని ప్రభాకర్





**దెందులూరు ఆగస్టు 29 నవభూమి :** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం లో కార్డినల్ గ్రేషియస్‌నీ మర్యాదపూర్వకంగా కలిసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు బిషప్ డాక్టర్ జయరావ్ పొలిమేర 60వ జన్మదిన వేడుకల్లో భాగంగా మూడు రోజులపాటు కొనసాగిన పలు విస్తృత స్థాయి సేవా కార్యక్రమాలు - 3రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలోని జైశాలి ప్రాంగణంలో సోషల్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఏలూరు బిషప్ పొలిమేర జయ రావుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మెట్రోపాలిటన్ ముంబై అగ్ర పీఠాధిపతి కార్డినలు ఓస్వాల్డ్ గ్రేషియస్ - జాబ్ మేళాలో యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పాల్గొన్న పలు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు.ఈ సందర్భంగా తమ దెందులూరు నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళాను నిర్వహించిన ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావు పొలిమేర గారిని, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఇమ్మానుయేల్‌కి, వారి బృందానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందనలు తెలిపారు.అదేవిధంగా 3 రోజుల పర్యటనలో భాగంగా తమ దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలంలో పర్యటించి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ముంబై అగ్ర పీఠాధిపతి కార్డినల్ వోస్వాల్డ్ గ్రేసియస్‌నీ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు... రాబోయే రోజుల్లో సైతం దెందులూరు నియోజకవర్గ పరిధిలో సోషల్ సర్వీస్ సెంటర్ వారి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు..

## ఏఎంసీ చైర్మన్,డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన 'విబిఆర్'



**నెల్లూరు,ఆగస్టు 29, (నవభూమి):** నెల్లూరు జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం మహోత్సవానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ,రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు.శుక్రవారం నగరంలోని స్థానిక మాగుంట లే అవుట్ దగ్గర ఉన్న పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో అట్టహాసంగా జరిగిన ప్రమాణ స్వీకారం మహోత్సవంలో విబిఆర్ పాల్గొని.. నూతనంగా ఎంపికైన చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి,వైస్ చైర్మన్ రాపూర్ చంద్రశేఖర్లతోపాటు మరో 13 మంది డైరెక్టర్లను అభినందించి.. శుభాకాంక్షలు తెలియజేశారు.రైతుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్న కూటమి ప్రభుత్వానికి మరింత వన్నె తెచ్చేలా ఏఎంసీ చైర్మన్,సభ్యులు వ్యవహరిస్తారని విజయ భాస్కర్ రెడ్డి ఆకాంక్షించారు.

## కోసిగిలో కన్నుల పండుగగా శ్రీ గణేష్ నిమజ్జనం

**కోసిగి.ఆగస్టు 29 (నవభూమి):** వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా కోసిగిలో ఊరు రా..వాడవాడల్లో కొలువుదీరిన గణనాదులకు విశేష పూజలు చేసి మూడవ రోజు అయిన శుక్రవారం నాడు నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. కోసిగి టౌన్ లో సుమారు 50 గణేష్ విగ్రహాలు మండల పరిధి లో మరో 60 విగ్రహాల వరకు కొలువు దీరగా ఇందులో 90 శాతం విగ్రహాలు మూడవ రోజునే నిమజ్జనం కు తీసుకెళ్లారు.మరో 10 శాతం మాత్రమే 5 వరోజుఅనగా ఆదివారం నాడు నిమజ్జనం చేస్తారని తెలిసింది.కోసిగిలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం కు ఈ సారి డిజె లు పాటలు కాకుండా సాంప్రదాయ పద్ధతిలో మేలతాలలతో ఊరేగింపు చేస్తూ నిమజ్జనం కు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కోసిగి లో సందడి నెలకొనింది . కొందరు పులికనుమ ప్రాజెక్ట్ లో నిమజ్జనం చేయగా మరికొందరు తుంగభద్ర నదికి తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కోసిగి సిఐ మంజునాథ్, ఎస్సై హనుమంత రెడ్డి ల ఆధ్వర్యంలో అదనపు పోలీసుల తో భారీ బందోబస్తు నిర్వహించారు.





### ఈ ఎమ్మెల్యే మాకు వద్దంటున్న

# శింగనమల టిడిపి కార్యకర్తలు

- ఎమ్మెల్యే బండారు శ్రావణి,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ డౌన్ డౌన్ అంటూ నినాదాలు
- బుక్కరాయసముద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద పెట్రోల్ పోసుకున్న టిడిపి కార్యకర్త
- ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, స్టోర్ డీలర్ల పోస్టులు అమ్ముకుంటున్న ఎమ్మెల్యే, ఎంపీ
- శింగనమల టిడిపిలో తారా స్థాయికి చేరిన వర్గ విభేదాలు
- బ్యానర్లు పట్టుకొని నిరసన తెలిపిన టిడిపి నాయకులు కార్యకర్తలు







**అనంతపురం ఆగస్టు 29 నవభూమి బ్యూరో:** శింగనమల నియోజవర్గానికి భారతదేశంలోనే మంచి పేరు ఉంది. ఈ నియోజకవర్గానికి చెందిన నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. అలాగే తరిమెల నాగిరెడ్డి ఒక నిజాయితీ నిబద్ధతకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ప్రజల హృదయాల్లో మంచి పేరును సాధించుకున్నారు. అలాంటి నియోజకవర్గాన్ని నేటి నేతలు చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం శింగనమల నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కార్యకర్తలకు న్యాయం చేయకుండా ఇతర పార్టీల నుంచి వచ్చిన కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, రేషన్ డీలర్ల పోస్టులు నిజమైన కార్యకర్తలకు ఇవ్వకుండా లక్షల డబ్బులు ఇచ్చిన ఇతర కార్యకర్తలకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఇస్తున్నారని నిజమైన కార్యకర్తలకు ఏమాత్రం గుర్తింపు లేదని కార్యకర్తలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం బుక్కరాయసముద్రం మండలానికి చెందిన టిడిపి నాయకులు ,కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ డౌన్ డౌన్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. బండారు శ్రావణి శ్రీ వద్దు చంద్రబాబు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నుంచి గత 15 నెలలుగా శింగనమల నియోజవర్గంలో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరాయి. శింగనమల నియోజవర్గంలో ఎన్నికల ముందు దిసభ్య కమిటీ సభ్యులను నియమించింది. బండారు శ్రావణి గతంలో ఇన్చార్జిగా ఉన్నప్పటి నుంచి సింగనమల నియోజవర్గంలో ఇంచార్జ్ తో పాటు టూ మెన్ కమిటీ సభ్యులు కూడా బాధ్యతలు వహిస్తున్నారు. ఎన్నికల ముందు బండారు శ్రావణి టూ మెన్ కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి కలిసి ఎన్నికల్లో బండారు శ్రావణి కి మద్దతుగా నిలిచారు. బండారు శ్రావణి ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక నెలరోజులపాటు వర్గ విభేదాలు లేకుండా కలిసిమెలిసి ఉన్న ఆ తర్వాత ఎమ్మెల్యే తీరు సరిగా లేకపోవడంతో టూ మెన్ కమిటీ సభ్యులు విడిపోయారు. అప్పటినుంచి సింగనమల నియోజవర్గంలో రెండు నెలలకు ఒకసారి గొడవలు జరుగుతూనే ఉన్నాయి. అనంతపురం నగరంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఇటీవల ఎమ్మెల్యే అధ్యక్షతన ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. కార్యకర్తలకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు, స్టోర్ డీలర్ పోస్టులు ను నియమించడానికి ప్రతి మండలం నుంచి సమావేశానికి రావాలని కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి, టూ మెన్ కమిటీ సభ్యులతో కలసి సమావేశాలు నిర్వహించినప్పటికీ టూ మెన్ కమిటీ సభ్యుల వర్గీయులకు స్టోర్ డీలర్లు పోస్టులు, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు లు ఇవ్వకపోవడంతో సాక్షాత్తు రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి అనంతపురం జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు ఎమ్మెల్యే పై తీవ్రంగా ఫైర్ అయ్యారు. కణంపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ పలుమార్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి పై ఫిర్యాదు చేశారు. టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేసిన కార్యకర్తలకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు, స్టోర్ డీలర్ పోస్టులు ఇవ్వకుండా డబ్బులు వచ్చినవారికి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఇస్తున్నారని వారు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ఫిర్యాదు చేశారు. పలుమార్లు అధిష్టానానికి ఫిర్యాదు






చేసిన ఎటువంటి ఫలితం లేదని కార్యకర్తలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్యే తల్లి పై కణంపల్లి ప్రసాద్ అనంతపురం జిల్లా ఎస్పీకి పలు మార్లు ఫిర్యాదు చేశారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వందలాది మంది టిడిపి కార్యకర్తలు నాయకులు ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా బుక్కరాయ సముద్రం మండల టిడిపి కన్వీనర్ అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ 2009 సంవత్సరం నుంచి తాను టిడిపిమండల కన్వీనర్ గా పనిచేస్తున్నానని అన్నారు. అయితే గతంలో మేట్స్ గా పనిచేసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న సురేష్ కుమార్ కు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఎంపీ ఎమ్మెల్యే కలసి అపాయింట్మెంట్ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. 2024 సాధారణ ఎన్నికలు జరిగినప్పుడు ఎమ్మెల్యే ఎంపీ బుక్కరాయసముద్రం పంచాయతీలో జరిగిన ఎన్నికల ప్రచారానికి రాలేదు అన్నారు. అయినప్పటికీ భారీ మెజార్టీతో వారిద్దరిని గెలిపించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే నీతి నిజాయితీకి నిబద్ధతకు క్రమశిక్షణకు మారుపేరని అయితే ప్రస్తుతం ఎమ్మెల్యే ఎంపీ అవినీతికి పాల్పడి ఫీల్డ్ అసిస్టెంట్, స్టోర్ డీలర్ పోస్టు అమ్ముకుంటున్నారన్నారు. సైలెంట్ కరెక్షన్ కింగ్ అనంతపురం ఎంపీ అనంతపురం పార్లమెంట్ సభ్యులు చూసేకి ప్రజలకు ఎంతో సైలెంట్ గా కనిపిస్తారు. ఏమి తెలియని వ్యక్తిగా ప్రవర్తిస్తారు. అయితే సైలెంట్ గా కరప్షన్ కు పాల్పడతారని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. అనంతపురం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి , సింగనమల , రాయదుర్గం , కళ్యాణ్ దుర్గం ఈ ఎంపీ పరిధిలోకి వస్తాయి . ఈయన అనంతపురం పార్లమెంటు పరిధిలోని ఆరు నియోజకవర్గాల్లో పర్యటించకుండా కేవలం సింగనమల నియోజవర్గంలో పర్యటిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని టిడిపి నాయకులు ,కార్యకర్తలు ఆయన అవినీతిపై బుక్కరాయసముద్రంలో టిడిపి కార్యకర్తలు ధర్నా చేసి ఆయన అవినీతి గురించి వివరించారు. మిగతా నియోజవర్గాల్లో ఎంపీని ఎమ్మెల్యేలు రానివ్వకపోవడంతో ఆయన పెత్తనం చెల్లకపోవడంతో సింగనమల నియోజవర్గంలో పర్యటిస్తూ ఎమ్మెల్యేతో కలిసి ఎంపీ అవినీతికి పాల్పడుతున్నారని ధర్నాలో టిడిపి కార్యకర్తలు బహిరంగంగా చెప్పుకొచ్చారు.

### జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద

# మొత్తం పెన్షన్లు 2,80,471



**అనంతపురం, ఆగస్టు 29 నవభూమి బ్యూరో:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం సాయంత్రం పెన్షన్లు, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం 2,80,471 పెన్షన్లు ఉన్నాయని, పెన్షన్లకు 123 కోట్ల 86 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో వికలాంగుల పెన్షన్లు మొత్తం 45,240 ఉండగా, ఆరోగ్య పెన్షన్లు 2,433 ఉన్నాయని, మొత్తం 47,673 పెన్షన్లు ఉన్నాయన్నారు. ఇందులో పునః పరిశీలన పూర్తి అయిన వాటికి సంబంధించి 35,977 వికలాంగుల పెన్షన్లు, 2,433 ఆరోగ్య పెన్షన్లు కలిపి మొత్తం 38,410 పెన్షన్లు పునః పరిశీలన పూర్తయినవన్నారు. దీనిలో 40 శాతం కంటే ఎక్కువ అర్హులుగా గుర్తించినవి 25,516 వికలాంగుల పెన్షన్లు, 979 ఆరోగ్య పెన్షన్లు కలిపి మొత్తం 26,495 ఉన్నాయని తెలిపారు. 40 శాతం కంటే తక్కువ అనర్హులుగా గుర్తించినవి 9,275 వికలాంగుల పెన్షన్లు, 326 ఆరోగ్య పెన్షన్లు కలిపి మొత్తం 9,610 ఉన్నాయన్నారు. క్యాటగిరి మార్పుకు అర్హులుగా గుర్తించిన వాటికి సంబంధించి 1,186 వికలాంగుల పెన్షన్లు, 1,128 ఆరోగ్య పెన్షన్లు కలిపి మొత్తం 2,314 ఉన్నాయని పేర్కొన్నారు.పెన్షన్ కొనసాగింపునకు సంబంధించి 40 శాతం అంతకంటే ఎక్కువ ఉన్న తాత్కాలిక సర్టిఫికెట్లు కలిగినవి, ఎంఆర్/ ఎమ్ఐ ఉన్న 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, అప్పీల్ చేయబడినవి (40 శాతం కంటే తక్కువ) మొత్తం వికలాంగుల పెన్షన్లు 7,148, ఆరోగ్య పెన్షన్లు 251 కలిపి మొత్తం 7,399 పెన్షన్లు కొనసాగింపు చేయడం జరుగుతుందన్నారు. అప్పీల్ లకు సంబంధించి అప్పీల్ చేయబడినవి (40 శాతం కంటే తక్కువ) మరియు కేటగిరి మార్పునకు అప్పీల్ చేయబడినవి వికలాంగుల పెన్షన్లు 5,345, ఆరోగ్య పెన్షన్లు 696 కలిపి 6,041 పెన్షన్లు ఉన్నాయన్నారు. అలాగే అప్పీల్ చేయనివి (40 శాతం కంటే తక్కువ) వికలాంగుల పెన్షన్లు 2,127, ఆరోగ్య పెన్షన్లు 75 కలిపి మొత్తం 2,202 ఉన్నాయని తెలిపారు. క్యాటగిరి మార్పుకు అప్పీల్ చేయనివి వికలాంగుల పెన్షన్లు 875, ఆరోగ్య పెన్షన్లు 639 కలిపి మొత్తం 1,514 ఉన్నాయని పేర్కొన్నారు. సదరంలో ఇంకను పునః పరిశీలనకు పంపనివి 9,263 వికలాంగుల పెన్షన్లు ఉన్నాయన్నారు.పునః పరిశీలన సమయంలో అనర్హమైనవిగా తేలిన 9,601 పెన్షన్లలో 7,399 మందికి సెప్టెంబర్ ఒకటవ తేదీన పెన్షన్ వస్తుందన్నారు. 40 శాతం మరియు అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న తాత్కాలిక సర్టిఫికెట్లు కలిగిన 2,123 పెన్షనర్లకు పెన్షన్లు కొనసాగుతాయన్నారు. మెంటల్ రిటార్డేషన్ ఉన్న 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 35 మంది పిల్లలకు పెన్షన్ లభిస్తుందన్నారు. ఇప్పటికే అప్పీలు చేసుకున్న 5,241 మంది పెన్షనర్లు 1 సెప్టెంబర్ 2025న పెన్షన్ పొందుతారన్నారు. ఇప్పటివరకు అప్పీలు చేసుకోని 2,202 పెన్షన్ల వారు సంబంధిత %వీణూ%/మునిసిపల్ కార్యాలయంలో అప్పీలు చేసుకోవచ్చన్నారు. 30 ఆగస్టు 2025 సాయంత్రం 5.00 గంటల వరకు అప్పీళ్ళు చేసిన అందరికి సెప్టెంబర్ 1న 2025 పెన్షన్ చెల్లింపు జరుగుతుందని తెలిపారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందరాదని సూచించారు.ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఐహెచ్ఎస్ డా.డేవిడ్, డిఆర్డిఏ ఏపిడి రాధారాణీ, తదితరులు పాల్గొన్నారు.



## కావలి వెళ్తుంటే.. పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం



**నెల్లూరు,ఆగస్టు 29,(నవభూమి):** కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించెందుకు వెళ్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నెల్లూరు రాంజీ నగర్ లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ.. వారిని జైల్లో నిర్బంధించి రాక్షస ఆనందం పొందుతుందన్నారు.కూటమి ప్రభుత్వ దుర్మార్గ పాలనతో ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికుందా.. లేదా అన్న సందేహం ప్రతిఒక్కరిలో కలుగుతుందన్నారు.కావలిలో అధికార పార్టీ చేస్తున్న అక్రమాలను బయటపెట్టేలా.. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రయత్నిస్తే.. వారిపై అత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణం అన్నారు.రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భరోసా నింపేందుకు కావలి వెళ్తుంటే.. పోలీసులు మమ్మల్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు.ఈ విధమైన దుష్ట సంస్కృతి నెల్లూరు జిల్లాలో ఎన్నడు చూడలేదన్నారు. అధికార పార్టీ నేతల ఆదేశాలతో వైఎస్ఆర్సిపి నేతలను ఎక్కడికి అక్కడ నిర్బంధించడం చూస్తుంటే.. ప్రజాస్వామ్యం కనుమరుగయ్యిందేమోనన్న అనుమానం కలుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నాం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బెదిరితే లేదని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వ నేతలు చేస్తున్న ఆకృత్యాలు,అరాచకాల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని.. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన 'కార్పొరేటర్ రామకృష్ణ'



**నెల్లూరు,ఆగస్టు 29, (నవభూమి):** నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 47వ డివిజన్ సచివాలయంలో క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ పాల్గొని.. లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో పాత రేషన్ కార్డుల స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి రేషన్ కార్డుపై ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ఉండటం వలన పారదర్శకంగా రేషన్ సరుకులు పంపిణీ జరుగుతుందన్నారు.ఆధార్ లింక్,బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా నేరుగా లబ్ధిదారులు ప్రయోజనం పొందగలరన్నారు.ఒకే కార్డు ద్వారా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనైనా సరుకులు పొందే అవకాశం ఉంటుందన్నారు.లబ్ధిదారుల వివరాలు,కుటుంబ సభ్యుల సమాచారం,పొందిన సరుకుల వివరాలు అన్నీ సులభంగా ట్రాక్ అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఈ చంగయ్య, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్,కోటపాటి రాజా, బి ఎల్ సి వెంకటేశ్వర్లు,ఆర్కాట్ శీను,డీ నరేంద్ర, వెంకటేశ్వర్లు (శెట్టి),ముని కుమార్, సిహెచ్ గిరిధర్, ఆర్ వి గిరి,మహంకాళి సురేంద్ర,టిచంద్ర,సుమలత, ఉమెనహీ బేగం,బాలు,జాకీర,సచివాలయం సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటన వివరాలు



**పర్చూరు,ఆగస్టు 29 (నవభూమి):** మార్టూరులో శనివారం అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొంటారని క్యాంప్ కార్యాలయ ప్రతినిధి ప్రకటన ద్వారా తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం క్యాంప్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందిస్తారని చెప్పారు. నూతనంగా నియమితులైన అంగన్వాడి సహాయకులు, కార్యకర్తలకు అపాయింట్మెంట్ లెటర్స్ అందజేస్తారని తెలిపారు. అనంతరం స్త్రీ శక్తి మహిళా సదస్సులో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. కావున కూటమి నాయకులు, కార్యకర్తలు గమనించాలని కోరారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు



**అనంతపురము, ఆగస్ట్ 29నవభూమి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు సెప్టెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, ఐఏఎస్ శుక్రవారం నాడు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఆగస్టు 31, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే సెప్టెంబర్1, 2025 నుండి నవంబర్ 30, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, అనంతపురము వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐ.ఎ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బిజెపి ప్రభుత్వ పాలన బ్రిటీష్ పరిపాలన లాగా ఉంది

**బాపట్ల – నవభూమి :** బాపట్ల చిల్ రోడ్డు సెంటర్లో బాపట్ల జిల్లా సంచార జాతి కులాల నాయకులతో కలిసి బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగులు విభాగం అధ్యక్షులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నేడు భీమవరంలో జరుగనున్న 73వ విముక్తి సంచారజాతుల స్వాతంత్ర దినోత్సవం 9వ వార్షికోత్సవ సభల కరపత్రాలను చల్లారామయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య విలేకరులతో మాట్లాడుతూ సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్రా వీరన్న అధ్యక్షతన నేడు జరుగుతున్న సభలకు బాపట్ల జిల్లా స్థాయిలో నాయకులు తో కలిసి కులాల పెద్దలు, నాయకులతో కలిసి వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కేంద్ర ప్రభుత్వం దేశంలోని సంచార జాతి కులాల్లో ఉన్న నిరుద్యోగులకు ఏ ఉపాధి ఉద్యోగాలు , రాజకీయ అవకాశాలు కూడా కల్పించకుండా కేవలం వారి ఓటు హక్కును మాత్రమే వినిగించుకుంటున్నారని మండిపడ్డారు. నేడు జరుగుతున్న సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి మా డిమాండ్లను బలంగా గలమెత్తుతామని ఈ సందర్భంగా చల్లా రామయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంచారజాతులు నాయకులు బిట్రా వెంకటేష్, కే రాంబాబు, పసుపులేటి సాంబయ్య, చల్లా ఏడుకొండలు, చిత్తారి జకరయ్య, కత్తుల గోపి, ప్రతాప వెంకటేశ్వర్లు, కమాదుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు కీ.శే పల్లె ఉమా 7వ వర్ధంతి

## వర్ధంతి సందర్భంగా భారీగా ఏర్పాట్లు

## ఉమా వర్ధంతికి భారీగా తరలిరానున్న అభిమానులు



**అనంతపురం : ఆగస్టు 29 నవభూమి:**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి కీ శే పల్లె ఉమా 7 వ వర్ధంతినీ శనివారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉమా వర్ధంతి సందర్భంగా రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి సమీపంలోని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పల్లె ఉమా ఘాటు వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు ఘనంగా నివాళులు అర్పించనున్నారు. పల్లె ఉమా వర్ధంతి వేడుకలకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచే కాకుండా అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి పల్లె అభిమానులు భారీగా తరలిరానున్నారు. ఉమా వర్ధంతి సందర్భంగా శుక్రవారం ప్రసన్నాయన పల్లి వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో భోజన ఏర్పాట్లు, రక్తదాన శిబిరాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు , పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ సుబ్బారావు , మన్మథేశ్వర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, వైభవ్ , ఎమ్మెల్యే ముద్దుపాటి లక్ష్మీనారాయణ , పీవీ కేకే డిగ్రీ కళాశాల రమణ , భాషా, కళాశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# డీఎస్సీలో 318వ ర్యాంక్ సాధించిన మహిళా కానిస్టేబుల్



**మాడుగుల ఆగస్టు 30 నవభూమి:**వ మండలంలోని ఒమ్మలి గ్రామానికి చెందిన ఖాతా లోవ కానిస్టేబుల్ గా పని చేస్తూనే 2025 డీఎస్సీలో 318 ర్యాంక్ సాధించింది. 2018 బ్యాచ్‌లో కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించి , అనకాపల్లి పోలీస్ స్టేషన్ లో పని చేసి , ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఆర్ బి ఎక్స్ లో పని చేస్తూ డీఎస్సీ పరీక్షలకు సిద్ధమై 318 వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన విజయానికి భర్త, అత్తామామ,తల్లితండ్రులు ప్రోత్సాహం తోనే డీఎస్సీ లో 318 వ ర్యాంక్ సాధించానని ఆమె తెలిపారు.గ్రామ టీడీపీ నాయకులు నందారపు సన్యాసి రావు , సుంకరి సింహాచలం నాయుడు గ్రామం లో డీఎస్సీ లో విజయం సాధించిన వారికి అభినందనలు తెలిపి యువతకు ఆదర్శమని కొనియాడారు.

# దమ్ము చక్రాలతో రోడ్లు పాడవుతున్నాయి



**బాపట్ల – నవభూమి :** దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డు పై ప్రయాణించడం వలన రోడ్డులు దెబ్బ తింటున్నాయని , రోడ్డు పై ప్రయాణించేప్పుడు సాధారణ టైర్లతో మాత్రమే ప్రయాణించాలని ట్రాక్టర్ యజమానులను డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కె. పరంధామ రెడ్డి కోరారు. వరి నాట్లు సీజన్ లో ఎక్కువగా ట్రాక్టర్ యజమానులు ఈ పొరపాటు చేస్తున్నారని, పొలం గట్టు వరకు సాధారణ టైర్లతో ప్రయాణించి పొలంలో దిగే ముందు దమ్ము చక్రాలను మార్చు కోవాలని, పని ముగిసిన వెంటనే తిరిగి సాధారణ టైర్లను మార్చుకొని మాత్రమే రోడ్లు పైకి రావాలని ట్రాక్టర్ యజమానుల ను ఆయన కోరారు. తప్పని సరి పరిస్థితుల్లో, తక్కువ దూరం ప్రయాణించేప్పుడు సేఫ్టీ మెటల్ రింగ్ ను వినియోగించాలని సూచించారు. దమ్ము చక్రాలతో రోడ్ల మీద పట్టుబడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో ట్రాక్టర్ యజమానులు సహకరించాలని కోరారు. ఈ రోజు నగరం పరిసర ప్రాంతాల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ వాహన తనికీలు నిర్వహించి రెండు ట్రాక్టర్లకు అపరాధ రుసుం విధించి నట్లు ఆయన తెలిపారు. ఈ డ్రైవ్స్ కొనసాగిస్తామని, డ్రైవర్లందరు రూల్స్ పాటించటంతో పాటు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు.

# హద్దు మీరుతున్న వేగం...కార్లతో ప్రాణాప్రాయం

**మద్రిపాడు –నవభూమిన్యూస్:**మండల కేంద్రం మద్రిపాడు నుండి బద్వేలుకు వెళ్లే జాతీయ రహదారి పై మద్రిపాడు సమీపాన బొగ్గులోల గుంట దగ్గర అతి వేగం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు అక్కడ ఆనవాళు కనిపిస్తున్నాయి...కారు తిరగబడి నుజ్జు నుజ్జు అయింది.పూర్తి వివరాలు తెలియాల్సివుంది...



# సీఎం సహాయనిధి చెక్కులుపంపిణీ

**బాపట్ల – నవభూమి :** సీయం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు .బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలంలో అర్హులైన 50 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. సీయం సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు బాపట్ల మండలం పిన్నిపోయిన వారి పాలెం గ్రామానికి చెందిన పిన్నిబోయిన శివ పార్వతి, బాపట్ల మండలం కొండబట్లవారిపాలెం గ్రామానికి చెందిన ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామానికి చెందిన నగనం సుబ్బారావు, బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన విజయలక్ష్మి, బాపట్ల మండలం కొత్త ఓడరేవు గ్రామానికి చెందిన నక్క మస్తాన్ రెడ్డి, బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన కత్తి ప్రజ్యాష్ , బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన మల్లంపాటి అప్పారావు , బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన మెట్ల లక్ష్మీ , బాపట్ల మండలం



కంకటపాలెం గ్రామానికి చెందిన నల్లమోతు లీలావతి , బాపట్ల మండలం హనుమాన్ నగర్ కి చెందిన పిల్లొట్ల వెంకటసుబ్బారావు, బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి రామ శివ నాగేంద్రమ్మ, బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామానికి చెందిన షేక్ కలిషా, బాపట్ల మండలం రాంనగర్ కి చెందిన అవనిగడ్డ సింగయ్య , బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామానికి చెందిన బండపల్లి వీర కుమారి, బాపట్ల మండలం బేతపూడి గ్రామానికి చెందిన దొంతిన శ్రీనివాస రెడ్డి, బాపట్ల మండలం గ్రామానికి చెందిన మూతకన జీవిత, బాపట్ల మండలం ముత్తాయపాలెం కనకాద్రినగర్ కి చెందిన జగన్నాథం, బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన కుక్కల ఏడుకొండలు రెడ్డి, బాపట్ల మండలం అడవి పల్లిపాలెం గ్రామానికి చెందిన సురదా చరిష్మా , బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన ఇనగంటి రాంబాబు, బాపట్ల మండలం పిన్నిబోయినవారిపాలెం గ్రామానికి చెందిన గవిని లక్ష్మణ్, బాపట్ల మండలం పిన్నిబోయిన వారి పాలెం గ్రామానికి చెందిన వేమినేని శ్రీనివాసరావు, బాపట్ల మండలం పూండ్ల గ్రామానికి చెందిన ఆషా, బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన కుర్ర దశరథరామయ్య , బాపట్ల మండలం కొత్త ఓడరేవు గ్రామానికి చెందిన వారి సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన నక్క బాబు, బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామానికి చెందిన జెట్టి దినేష్ , బాపట్ల మండలం అడవి పల్లిపాలెం గ్రామానికి చెందిన వాత్సల్యకి , బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన మిండ నిర్మల జ్యోతి , బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామానికి చెందిన ఈఊరి వెంకట రత్నం , బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చంబేటి రూతమ్మ , బాపట్ల మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన బొడ్డు పద్మా , బాపట్ల మండలం పిన్నిబోయిన వారి పాలెం గ్రామానికి చెందిన పిన్నిబోయిన గోపి రాజు, బాపట్ల మండలం కంకటపాలెం గ్రామానికి చెందిన మోపర్తి మహేష్ , బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన మర్రి పద్మావతి, బాపట్ల మండలం మూలపాలెం గ్రామానికి చెందిన బొలిమేర తిరుపతిరావు, బాపట్ల మండలం వెదులపల్లి గ్రామానికి చెందిన గండికోట రాంబాబు, బాపట్ల మండలం అడవిపల్లి పాలెం గ్రామానికి చెందిన చొక్కా తేజస్విని, బాపట్ల మండలం బేతపూడి గ్రామానికి చెందిన గుంట్ల యోగి రామకృష్ణ , బాపట్ల మండలం అడవిపల్లిపాలెం గ్రామానికి చెందిన సురదా ఏసు, బాపట్ల మండలం పిన్నిపోయినవారిపాలెం గ్రామానికి చెందిన బలగాని అరుణ జ్యోతి, బాపట్ల మండలం అడవి పల్లిపాలెం గ్రామానికి చెందిన పిక్కి ప్రేమ జ్యోతి, బాపట్ల మండలం అడవి గ్రామానికి చెందిన కొండా సువర్ణ , బాపట్ల మండలం అడవిపల్లి పాలెం గ్రామానికి చెందిన గోసల అప్పల రాజు, బాపట్ల మండలం కొండబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన పర్వతరెడ్డి చైతన్య వెంకట వివేక్ ,బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామానికి చెందిన కాగిత రామారావు, బాపట్ల మండలం మూలపాలెం గ్రామానికి చెందిన గట్టుపల్లి రెశ్వంత్, బాపట్ల మండలం మద్దిబోయినవారిపాలెం గ్రామానికి చెందిన మద్దిబోయిన సుబ్బమ్మ , బాపట్ల మండలం కొండబట్లవారిపాలెం గ్రామానికి చెందిన నరహరి సుబ్బారావు , బాపట్ల మండలం పూండ్ల గ్రామానికి చెందిన పసుపులేటి వెంకటలక్ష్మి లకు ఎమ్మెల్యే వేగేశ్ నరేంద్ర వర్మ రాజు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.

# దేశ భాషలందు తెలుగు లెస్స

**బాపట్ల – నవభూమి :** అన్ని భాషలందు తెలుగు భాష లెస్స, తెలుగు భాషను బతకనిద్దాం, గౌరవిద్దామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గిడుగు రామమూర్తి జన్మదినం, తెలుగు భాష దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగింది. గిడుగు రామమూర్తి చిత్రపటానికి కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. వ్యవహారిక తెలుగు భాష మరింత వినియోగంలోకి తీసుకురావాలని ఉద్యమం చేసిన గొప్ప చారిత్రాత్మక వ్యక్తి రామమూర్తి అని కలెక్టర్ ప్రశంసించారు. సవరం సామాజిక వర్గానికి లిపి సృష్టికర్త ఆయనేనని వివరించారు. 1863 లో జన్మించిన ఆయన విద్యను అభ్యసించే సమయంలో గ్రాంథికం ఏలుబడిలో ఉందన్నారు. దాన్ని వ్యతిరేకిస్తూ 17 ఏళ్ల వయసు నుంచి తెలుగు భాష కోసం ఉద్యమించిన గొప్ప ఉద్యమకారుడని వర్ణించారు. తెలుగు భాషను వ్యవహారిక భాష గా మార్చాలని ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ఆయన కీర్తిని ఆగస్టు 29న శుక్రవారం మననం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. తెలుగు భాషలో పద్య శాసనాలు ప్రారంభమయ్యింది.. బాపట్ల జిల్లాలోని అద్దంకి పట్టణంలో నుండే నని ఆయన చెప్పారు. తెలుగు భాషకు బాపట్ల జిల్లా



పుట్టినిల్లు అని వివరించారు. తెలుగు భాష కోసం గిడుగు రామమూర్తి చేసిన త్యాగాలు మరువలేనివని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ అన్నారు. గ్రాంధిక భాష లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఆంక్షలు ఉన్న సమయంలో తెలుగు భాష కోసం రామమూర్తి గొప్ప ఉద్యమాలు చేసిన పోరాట యోధుడు అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలుగు భాష అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. 17 సంవత్సరాలకే తెలుగు ఉపాధ్యాయుడిగా సేవలందించడం ఆయన ప్రజ్ఞకు తార్కాణం అన్నారు. తెలుగు వ్యవహారిక భాష లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని చేపట్టిన ఉద్యమాలను ఆయన గుర్తు చేశారు.తెలుగు భాషకు వెలుగు లాంటి వ్యక్తి గిడుగు రామమూర్తి అని బెటర్ ఫర్ బాపట్ల కార్యదర్శి పి సి సాయిబాబు తెలిపారు. అందరికీ అర్థమయ్యే తెలుగు భాష లిపి అందుబాటులోకి రావాలని ఎంతో కృషి చేశారన్నారు. వ్యవహారిక భాష పితామహుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. తెలుగు భాషకు లిపి, తెలుగు పద్యం జన్మించిన స్థలం బాపట్ల జిల్లాలోని ఉండడం గొప్ప విషయం అన్నారు. తెలుగు పద్యం అద్దంకిలోని పుట్టిందని బాపట్ల జిల్లా తెలుగు భాష పుట్టినిల్లు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు

## నిర్వహించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల – నవభూమి :** బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం పక్కన భావపూరి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ , బిల్డర్స్, వెంచర్స్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రయ, ప్రెసిడెంట్ బొట్టు కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సెక్రెటరీ మొవ్వ రమేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని, ట్రెజరర్ ఒంగోలు రత్తయ్య, కార్యవర్గ సభ్యులు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు



**నెల్లూరు,ఆగస్టు 29,(నవభూమి):**శ్రీనివాసా అగ్రహారం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29, 30,31వ తేదీలలో ఐదు రోజులపాటు వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు.నెల్లూరు నగరంలోని శ్రీనివాస అగ్రహారంలో మొదటిరోజు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస అగ్రహారం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ లో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29, 39,31 వ తేదీలలో 5 రోజులపాటు వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొదటిరోజు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజ నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.అదే రోజు ఉట్టి మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.రెండవ రోజు ఆంధ్రుల, వికలాంగుల చిన్నారులకు హాస్టల్లో భోజనాల కార్యక్రమం,మూడవ రోజు అన్నదానం కార్యక్రమం, నాలుగో రోజు ఉభయ దాతల ఇంటింటి ప్రసాదాల పంపిణీ కార్యక్రమం,ఐదవ రోజు ప్రత్యేక వాహనంలో వినాయకుని స్వామిని ఏర్పాటు చేసి.. ప్రత్యేకంగా పూల అలంకరణ చేసి.. మేల తాళాలతో బాణా సంచాల కాలుస్తూ.. అత్యంత వైభవంగా ఊరేగింపు అనంతరం నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వినాయకుని స్వామి నిమజ్జనం కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని.. వినాయకుని స్వామికి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ వినాయక చవితి వేడుకల్లో సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస అగ్రహారం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులలో గిడుగు రామ్మూర్తి , ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు



**మాడుగుల ఆగస్టు 30 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పోజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే ప్రముఖ క్రీడా కారుడు ద్యాన్ చంద్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు భాషా తియ్యదనాన్ని , తెలుగు భాషా సాహిత్యాన్ని సామాన్యుడికి అందించిన ఘనత రామ్మూర్తి పంతులు కే దక్కుతుందని తెలిపారు.అలాగే తెలుగు భాషా దినోత్సవాలు గురించి విద్యార్థులకు వివరించారు.

# తిమ్మాయిపాలెం గ్రామంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**మద్రిపాడు –నవభూమి న్యూస్:**తిమ్మాయపాలెం గ్రామంలో వినాయక సందర్భంగా ఘనంగా ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని, విఘ్నాలన్ని తొలగి ప్రజలకు ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని ఆకాంక్షించారు.పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని ఆరాధించాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే గణనాథున్ని భక్తి శ్రద్ధలతో ఆరాధించాలని సూచించారు. ప్రజలు సుఖ శాంతులతో జీవించేలా, ప్రజలందరికీ ఆ ఏకదంతుని దివ్యమైన ఆశీస్సులు అందాలని, స్వామి వారి ఆశీస్సులతో తిమ్మాయపాలెం గ్రామంలో , కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిమ్మాయిపాలెంయూత్ పాల్గొన్నారు



